ANDHRA JYOTHI, VIJAYAWADA. Regd. No. H. 548

ఉదయం ★★★ Telephones 4212, 74343

చందా రేట్లు

	పికెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 – విజయవాడ – 1.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
పచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం! వారం వారం తప్పక చదవండి.
★
వెల : 50 పైసలు

సంపుటి 14 :: సంచిక 7 | విజయవాడ, జులై 7, 1973 శనివారం | 4 పేజీలు :: 16 పైసలు

ANDHRA PRADESH INFORMATION & PUBLICITY DEPT. HYDERABAD.

122765

జులై 28న ఇండో-పాక్ అధికారుల చర్చలు

తమ దేశంలోనే జరగాలని ఢిల్లీకి ఇస్లామాబాద్ లేఖ

న్యూఢిల్లి, జులై 6—

ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన ప్రాతిపదికపై ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య అధికార స్థాయి చర్చలు జులై 28వ తేదీన జరగాలని పాకిస్తాన్ నేడు సూచించింది.

జులై 3వ తేదీన శ్రీ స్వర్ణసింగ్‌వంటిన వర్తమానాలకి పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ అజీజ్ అహమ్మద్ సమాధానమిస్తూ పైవిధంగా పేర్కొన్నారు. ఈ చర్చలు జరగడానికి ఇస్లామాబాద్ లేదా పాకిస్తాన్‌లో జరగాలని కూడా ఆయన సూచించారు.

అయితే ఆ సమావేశం పరిగా ఎక్కడ జరగాలో అజీజ్ అహమ్మద్ సూచించలేదు. ఇంతకుముందు లేఖలో ఈ చర్చలు కరాచీలో జరగాలని పాకిస్తాన్ సూచించింది.

బంగ్లాదేశ్‌తో సంప్రతింపు ఈ లేఖకు ఇండియా సమాధానం వచ్చితుంది.

అజీజ్ అహమ్మద్ వర్తమానం గత రాత్రి ఇక్కడకు హాట్‌లైన్ ద్వారా అందినది.

బంగ్లాదేశ్‌తో సంప్రతింపులకు వీలుగా ఇండో-పాక్ సమావేశం ఢిల్లీలో జరగాలని ఇండియా సూచించినప్పటికి ఈ చర్చలు పాకిస్తాన్‌లో జరగాలన్న సూచనపట్ల అంత సౌముఖ్యం చూపకపోవచ్చునని అనుకుంటున్నారు.

ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలో సూచించిన మూడు తరగతుల వ్యక్తుల విషయానికి సంబంధించిన అంశాలను చర్చించడానికి పాకిస్తాన్ అంగీకరించినట్లు అధికార వర్గాలంటున్నాయి. విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఇండో-పాక్ చర్చలలో పై అంశాలకు మించి చర్చించబోమని చెప్పారు.

వర్తమానాలు చెప్పారు ఈ మూడు తరగతులవారు వీరు: యుద్ధఖైదీలు. పాకిస్తాన్‌లో నిర్బంధించబడిన బెంగాలీలు. పాకిస్తాన్‌కు తిరిగి వెళ్ళడానికి ఇష్టపడి బంగ్లాదేశ్‌లో నిర్బంధించబడిన పాకిస్తానీలు.

బంగ్లా గుర్తింపుకు భుట్టో పాతపాట

యుద్ధ ఖైదీల విచారణ ఆపి తీరాలని వివరణ

రావల్పిండి, జులై 6— యుద్ధ నేరాలు మోపబడిన పాకిస్తాన్ ఖైదీలపై విచారణ జరపాలన్న ఆలోచన బంగ్లాదేశ్‌ను గుర్తించబోమని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నేడు స్పష్టంచేశారు.

అమెరికన్ విలేకరులకు అయన నిన్న ఒక ఇంటర్వ్యూలో యుద్ధ నేరస్థుల సమస్యకు ఒకే ఒక మార్గాంతరం వున్నదని. అదేమనగా బంగ్లాదేశ్ విచారణ జరపవలసిన వ్యక్తులను పాకిస్తాన్ విచారణ జరపడం కావచ్చునని వివరించారు.

మొత్తంమీద బంగ్లాదేశ్ వ్రణలకు యుద్ధ నేరాల విచారణవల్ల అపకీర్తేలేదని తాను విశ్వసిస్తున్నట్టు. అందువల్ల విచారణ సమస్యపై ప్రధాని ముజిబుర్ రహమాన్ ప్రజాభిప్రాయ సేకరణ అవసరత లేదని భుట్టో అన్నారు.

సుప్రీం కోర్టుకు ప్రెసిడెంట్ భుట్టో లేఖ

రావల్పిండి, జులై 6 — పాకిస్తాన్ యుద్ధ ఖైదీల నందరిని విడుదల చేయనిదే బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించదని ప్రెసిడెంట్ జుల్ఫీ. ఎ. భుట్టో అన్నారు.

లాహోర్‌లోని పాకిస్తాన్ సుప్రీంకోర్టుకు ప్రెసిడెంట్ భుట్టో వ్రాసిన లేఖలో పై విధంగా తెలిపారు.

బంగ్లాదేశ్ గుర్తింపు విషయంలో నేషనల్ అసెంబ్లీకి ఓటు తీసుకోనడంపై ప్రెసిడెంట్ భుట్టో సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు.

ఢాకాలోగాని పాకిస్తాన్ వెలుపల. మరెక్కడ నైనాగాని పాకిస్తాన్ యుద్ధ ఖైదీలవిచారణ జరిగితే గుర్తింపు సమస్య వుండదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో ఆ లేఖలో తెలిపారు.

పాకిస్తాన్ యుద్ధఖైదీల విచారణ ప్రతిపాదన ఉపసంహరణ కాంతికి. సామరస్య పూర్వకంగా సమస్యలు పరిష్కరించుకోవాలని

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ పి. ఎన్. హక్సర్ ఢాకా ఆగమనం

ఢాకా జులై 6— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రత్యేక దూత శ్రీ పి. ఎన్. హక్సర్ నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చారు.

ఆయన సయమిస్తున్న బోయింగ్ 737 విమానం పొంకేకి పక్కులవల్ల లక్నోలో దిగవలసి రావడంతో రెండు గంటల ఆలస్యంగా ఇక్కడకు వచ్చారు.

లక్నోలో ఆ విమానం దిగిన తర్వాత తాను ఢిల్లీకి ఈ విషయం తెలియజేయగా భారత హైకమీషనర్ ఢాకా కి చెందిన విమానాన్ని పంపారని, దానిలో తాను ఢాకా చేరామని శ్రీ హక్సర్ చెప్పారు

శ్రీ హక్సర్‌తో పాటు విదేశాంగ శాఖ కార్యదర్శులు శ్రీ కె. పి. ఎస్. మీనన్ (బంగ్లాదేశ్ విభాగం), శ్రీ అశోక్ పటేల్ (పాకిస్తాన్ విభాగం) కూడా వచ్చారు.

శ్రీ హక్సర్ ప్రభుత్వాలకు సమాచార్థ యులో విదేశాంగ శాఖ కార్యదర్శి ఇనాయత్ కరీమ్, ఇండియాలో బంగ్లాదేశ్ రాయబారి మాలిక్, ఢాకాలో భారత హైకమిషనర్ శ్రీ మనిమరీదత్ వర్మలు స్వాగతం చెప్పారు.

త్వరలో జరగనున్న ఇండో-పాకిస్తాన్ అధికార స్థాయి చర్చలపై బంగ్లాదేశ్ నాయకులతో చర్చలకు అయన ఇక్కడకు వచ్చారు.

ఆహార వాణిజ్య సంస్థలో సమ్మెనిషేధం

దేశ రక్షణ నిబంధనల క్రింద కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు

న్యూఢిల్లి, జులై 6— ఆహార వాణిజ్య ఉద్యోగులు ఆరు నెలలపాటు సమ్మె చేయకూడదని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఉత్తర్వు వెంటనే అమలులోకి వస్తుంది. దేశ రక్షణ నిబంధనల క్రింద ఈ ఉత్తర్వు జారీ చేశారు.

కేంద్ర కార్మిక శాఖ జారీ చేసిన పత్రంలో ఆహార వాణిజ్య సంస్థలో సమ్మెవల్ల దేశ రక్షణకు దెబ్బ తగులుతుందని, సమాజానికి అవసరమైనవస్తువులు. సర్వీసుల నిర్వహణకు దెబ్బ తగులుతుందని పేర్కొన్నారు.

బొంబాయిలో పోలీసు కాల్పులు

రెండు వర్గాల కార్మికుల మధ్య ఘర్షణల ఫలితంగా

బొంబాయి, జులై 6— ఉత్తర బొంబాయిలోని వికోలి వద్దగల గ్రాడేక్ కాలనీ సమీపంలో కొందరు కార్మికులు పోలీసులపై నేటి మధ్యాహ్నం కాల్పులు జరిపారు.

ఆరు రౌండ్లు కాల్పినట్టు పోలీసులు చెప్పారు.

ఒక ఫ్యాక్టరీకి చెందిన రెండు గ్రూపుల ఉద్యోగుల మధ్య తగాదాలు చెలరేగడంతో పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది.

వివరాలు వెంటనే తెలియరావడం లేదు

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, జులై 6— బంగాళాఖాతంలో వాయువ్యదిశగా వాయుగుండం ఏర్పడింది. అది నేటి ఉదయం 8.30 గంటలకు పూరికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై వుంది. ఈ సమాచారాన్ని ఇక్కడి ప్రాంతీయ వాతావరణ పరిశోధనా కేంద్రం తెలియజేసింది.

ఈ వాయుగుండం ఇంకా ఉధృతమౌతుంది. తర్వాత నెమ్మదిగా వాయువ్య దిశగా పయనిస్తుందని పరిశోధనాలయం విడుదలచేసిన ప్రకటనద్వారా తెలుస్తున్నది.

జైపూర్, జులై 6— ప్రభుత్వోద్యోగుల సర్వీసు సమస్యలు పరిశీలనకై అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ రెండింటిని ఏర్పాటు చేయాలని, ఇందుకు బిల్లు ప్రవేశపెట్టాలని రాజస్థాన్ మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ ట్రిబ్యునల్స్ ఏర్పాటుతో ఉద్యోగుల సర్వీసు సమస్యలు సాధారణ సివిల్ కోర్టుల పరిధినుంచి మినహాయింపబడతాయి.



బధిరుల అఖిలభారత క్రీడామండలి ఆధ్వర్యాన జరిగిన పతాక దినోత్సవం సందర్భంగా ప్రధాని ఇందిరా గాంధి బధిరుల సందేశమనిధికి విరాళమిస్తున్న దృశ్యం

ఇద్దరు తెలంగాణా నాయకుల ఢిల్లీ ప్రయాణం

రాష్ట్ర సమస్యపై కేంద్రంతో చర్చల నిమిత్తం

హైదరాబాద్ జులై 6—

మాజీ పరిశ్రమల మంత్రి, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు ఫోరమ్ ఉపాధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు ప్రధానితో, ఇతర కేంద్ర నాయకులతో రాష్ట్ర రాజకీయ సంక్షోభాన్ని గురించి తిరిగి చర్చలు జరిపే నిమిత్తం నేటి ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

తెలంగాణా పక్షాలవారు, మాజీ మంత్రి శ్రీ ఎస్. సిద్దారెడ్డి కూడా నేడు ఢిల్లీ వెళ్ళారు.

రాష్ట్ర పరిస్థితిని పరిశీలించడానికి వీలుగా విస్తరించిన ఎక్కువ మంది కొన్ని త్యాత్ర వస్తుత రాష్ట్ర పరిస్థితికి సూచన పరిష్కారంకోసం అన్వేషిస్తున్న కేంద్ర ప్రభుత్వం తన కర్తవ్యాన్ని శ్రీ రెడ్డి జులై 15 వ తేదీన హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్ళిన తర్వాత ప్రకటించగలదని కూడా తెలుస్తున్నది.

అమోదకరమైన పరిష్కారం రూపొందించడంలో కేంద్ర ప్రభుత్వం. హోంమంత్రిత్వ శాఖ ప్రస్తుతం విమర్శపై వున్నట్టు ఇక్కడి రాజకీయవర్గాలు తెలియజేస్తున్నాయి.

"పరతులు లేకుండా సంతివర్గంలో చేరాలి"

శ్రీ కేదార్ పాండేకు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ సూచన

పాట్నా జులై 6— ముఖ్యత్వంగల వారికి తమ మంత్రివర్గంలో స్థానం లేదని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడిక్కడ చెప్పారు

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే ఎట్టి పరతులు లేకుండా మంత్రివర్గంలో చేరాలని అయన సూచించారు.

శ్రీ పాండే మంత్రివర్గంలో చేరే అంశంపై అయనతో ఎప్పుడైనా చర్చలకు తాను సిద్ధమేనని శ్రీ గఫూర్ చెప్పారు.

మంత్రివర్గంలో తమ వర్గానికి మూడవ వంతు ప్రాతినిధ్యం ఇవ్వవలసి వుంటుందని శ్రీ పాండే అంతకుముందు విలేకరులతో అన్నారు.

బెలూచిస్తాన్‌లో రష్యా కరపత్రంపై నిషేధం

కరాచీ, జులై 6— భారత ఉపఖండం విషయంలో రష్యా పాత్రను ఎండగట్టే కరపత్రం ఎంబసీని బెలూచిస్తాన్ రాష్ట్రప్రభుత్వం నిషేధించింది.

అవాస్తవ కథనాలు అతి కరపత్రంలో వున్నట్టు అధికార ప్రకటన తెలుపుతున్నది.

ఈ కరపత్రాన్ని పాకిస్తాన్‌లోని సోవియట్ యూనియన్ రాయబార కార్యాలయం పంపిణీ చేసింది.

'లెజిస్లేచర్ నాయకుడుగా శ్రీ రియానుఎన్నుకోవాలి'

శాసనసభ్యులకు గుజరాత్‌కు చెందిన 12 మంది ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 6— లెజిస్లేచర్‌కు కొత్త నాయకుడుగా శ్రీ కాంతిలాల్ డియానా. ఉపనాయకుడుగా శ్రీ రతూభాయ్ అధ్వానిని రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు ఎన్నుకోవాలని రాష్ట్ర పార్టీ సభ్యులకు గుజరాత్‌కు చెందిన 12 మంది పార్లమెంటు సభ్యులు సూచించారు.

రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులకు వారు వ్యక్తిగతంగా ఒక లేఖ వ్రాస్తూ లెజిస్లేటివ్ అసెంబ్లీలోని 138 మంది సభ్యుల మంతిమందిని సభ్యులను ప్రజాతంత్రం, వ్యక్తిగతాలు లేకుండా ఎన్నుకోవాలని వ్రాశారు.

ఈ సూచన అంగీకారయోగ్యం కాకపోతే కొత్త నాయకుని పేరును సూచించవలసిందిగా ప్రధాన మంత్రిని కోరవచ్చునని, పార్టీ మొత్తం ప్రయోజనాల దృష్ట్యా ఉద్యమమని తోచిన రీతిగా మంత్రులను ఎన్నిక చేయడంలో సలహా ఇవ్వవలసిందిగా కూడా ప్రధాన మంత్రిని కోరవచ్చునని వారు తమ లేఖలో సూచించారు.

"గుజరాత్‌లో మన పార్టీకి ఓటేదాలు చాలా ఎక్కువైనాయి. దీనికి మనమందరం బాధ్యులమని మేము భావిస్తున్నాము.

మన సంస్థ ఉత్తమ ప్రయోజనాలకోసం మనమందరం మళ్ళీ ఐక్యమై నిర్మాణానికి రావాలి.

"సమిష్టి విజ్ఞత, ఏకీభావం ప్రాతిపదికలో కొత్త నాయకుని ఎన్నుకోవడంలో గుజరాత్ ప్రజలవల్ల పవిత్రమైన ధర్మాన్ని నిర్వహించవలసి వుంది" అని వారు ఆ లేఖలో పేర్కొన్నారు.

శ్రీ యాదవ్‌తో తిరుగుబాటు వర్గం నాయకుల చర్చలు

బొంబాయి, జులై 6—తిరుగుబాటువర్గం కాంగ్రెసు నాయకులు శ్రీ చవాన్‌లాయ్ పటేల్, డాక్టర్ అమోల్ దేశాయ్ నేడు ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ శరద్ యాదవ్‌ను కలుసుకొని గుజరాత్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక సమస్యపై సంభాషణలు జరిపారు.

నాయకుని ఎన్నికపట్ల ఎన్నుకోవలసిన అవసరాలను నాయకులకు తాను సత్వరం తెప్పినట్లు శ్రీ యాదవ్ విలేకరులతో అన్నారు.

'దేశ పురోభివృద్ధికి యువకులు కృషి చేయాలి'

బొంబాయి సభలో ప్రధాని ఉద్బోధ

బొంబాయి, జులై 6—

కష్టాలను లక్ష్యపెట్టకుండా యువకులు, విద్యార్థులు దేశ ప్రగతి కోసం పనిచేయాలని ప్రధాని ఇందిరా గాంధి నేడు ఉద్బోధించారు.

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఏర్పాటు మహాసభకు ప్రధాని ఇందిరా గాంధి నేడు ప్రారంభోత్సవం చేస్తూ, దేశం ఎటువైపు పయనిస్తున్నదో గమనించాలని, దీనిలో విద్యార్థుల పాత్రఏమిటో యోచించుకోవాలని అన్నారు.

ఈ మహాసభకు 500 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రధాని 15 నిమిషాల సేపు ప్రసంగించారు.

ఇట్టి వసతి ఏర్పాటుచేయడం మంచిదని ప్రధాని అన్నారు. వారిని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి చర్చించడానికి ఇట్టి సమావేశాలు దోహదంచేయగలవని

(మిగతా 2 వ పేజీలో)

ప్రాంతీయ సంఘం విధుల అమలుపట్ల ప్రభుత్వ వైఖరి

అపరిష్కృతంగానే వున్నట్టు విశ్వసనీయవర్గాల కథనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6— ప్రాంతీయ సంఘం అధికారాలు, విధులను ప్రభుత్వం అమలుపరచడాలు లేవు అన్న సమస్య ఇంకా అపరిష్కృతంగానే వున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ విషయంలో ఇప్పటివరకు కేంద్రం నుంచి త్వరగా సలహా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం బాగా లేదు. ప్రాంతీయ సంఘం గత ఏడాది ఆమోదించిన పలు పథకాలు ఈ సంవత్సరం అమలుకోసం రాష్ట్ర ప్రభుత్వం వద్ద పడివున్నాయని తెలుస్తున్నది

గత ఏడాది, అంతకు ముందు సంవత్సరాలలో ప్రాంతీయ సంఘం ఆమోదించిన పథకాలకు మొత్తం 6.7 కోట్ల రూపాయలు ఖర్చుచేసినట్లు కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తెలంగాణాకు ప్రత్యేక అభివృద్ధి నిధి కాలక్రింద 1969లో కేంద్రం ఇచ్చిన 45 కోట్లకుగాను ఇప్పటికి 28 కోట్లు ఖర్చుచేశారు మిగిలిన ఈ సొమ్ము ఏడాది ఖర్చు చేస్తారు

ఖర్చుచేసిన సొమ్ములో ఎక్కువభాగం గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలకు అయింది. దీనిలో 12 కోట్లు ఈ కార్యక్రమాలకి ఖర్చు కాగా ఈ ఏడాది ఖర్చు చేసిన సొమ్ములోపాటు మొత్తం 14 కోట్లు వ్యయం అయింది.

దీనిని బట్టి, ప్రాంతీయ సంఘం పునరుద్ధరించినప్పటికి, దానికి అసలు విధులు లేవనే విషయం అర్థమవుతున్నది.

ప్రాంతీయ సంఘం అయిదవ ప్రణాళికలో పేర్కొనిన అభివృద్ధి పథకాలను అమలుచేయడం మాత్రమే దీని విధులుగా వుంటుంది.

వాటిగూర్చి ప్రణాళికను ప్రాంతీయ సంఘం ఇప్పటికే ఆమోదించినందున సంఘం పనిచేయకపోవడం వల్ల ప్రభుత్వం ఇబ్బందిని ఎదుర్కొనలేదు.

పెద్దవంక ఆనకట్టకింద పొలాలకు నీరు విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జులై 6— ఇక్కడకు సుమారు 18 కిలోమీటర్ల దూరంలోవున్న గోనెపాడు సమీపంలో వి పెద్దవంక ఆనకట్ట క్రింద రామాలకు గురువారం పలహారావు శ్రీ హెచ్. వి. పటేల్ విన్న పాయంత్రం నీరు విడుదల చేశారు.

తరచు కరువుకి గురయ్యే డిల్లాలలో వి గ్రామీణప్రాంతాలలో ఉపాధి కల్పనకు వాగ్దాన పంచవర్ష ప్రణాళికా కాలంలో అమలు జరపదలచుకొన్న 21 పథకాలలో ఇది ఒకటి. ఈ పథకానికి 2.5 లక్షల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేశారు. ఈ పథకం అమలువల్ల అదనంగా 400 ఎకరాల ఆహారధాన్యాలు పండించడానికి రైతులకు అవకాశం ఏర్పడుతుంది.

ఈ ఆనకట్ట క్రింద మొత్తం 288 ఎకరాల నాగు అవుతాయి.

దాదాపు రెండు వందల ఎకరాలకు ఒక పంట వరి పండించడానికి నీరు లభిస్తుంది. ఆనకట్ట పొడవు 25 అడుగులు.

ఈ ఆనకట్ట నిర్మాణాన్ని 1971 మే నెలలో ప్రారంభించారు.

ఈ పంట తరుణంలో హెక్టరీ కొన్ని పారుదలకు నీరందక రైతులకు పలహా ఇచ్చారు.

గ్రామసీమలో తాగునీరు, పశువులు, యిణాలు వ్యవసాయం శాఖ ఏర్పాటు చేసింది.

హైకోర్టులో ఎలెక్ట్రిసిటీ బోర్డు అసిస్టెంట్ ఇంజనీరు పిటిషన్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి

హైదరాబాద్ జులై 6—రాష్ట్ర విద్యుత్శక్తి సంస్థ చెందిన అసిస్టెంటు ఇంజనీరు (సివిల్) శ్రీ మహమ్మద్ ఇబ్రహీం దాఖలు చేసిన ఒక రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ కొండయ్య విచారణకు స్వీకరించారు. తనకుగల న్యాయమైన హక్కులను అలక్ష్యం చేసి, నలుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను తొమ్మిదుగురు అసిస్టెంట్ ఇంజనీర్లను స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డుకు చెందిన చీఫ్ ఇంజనీర్ ఉద్యోగులుగా చేర్చుకొని, పై అధికారులను ప్రొమోట్ చేస్తూ జారీ చేసిన ఉత్తరువులను అయిన పరాలు చేశారు. న్యాయమూర్తి శ్రీ కొండయ్య ఈ పిటిషన్‌పై ఒక ఉత్తరువు జారీచేస్తూ, ఇకముందు కొత్తగా ఎటువంటి చర్యలు తీసుకోగా కోర్టు చర్యగల ప్రతివాదికి నోటీసు జారీ చేయవలసి వుంటుందని స్పష్టం చేశారు.

భారీ పరిశ్రమల శాఖలో 'ఫిర్యాదుల' విభాగం

న్యూఢిల్లి, జులై 6— కేంద్ర భారీ పరిశ్రమలశాఖ, ఒక సీనియరు అధికారి అధ్యక్షత క్రింద 'ఫిర్యాదుల విభాగం' నెలకొల్పింది.

ఈ శాఖకు సంబంధించిన ప్రభుత్వ, ప్రయివేటు రంగం పరిశ్రమలనుంచి వచ్చిన ఫిర్యాదులను ఈ విభాగం వారు పరిశీలిస్తారు. లోపాలను సవరించడంలోపాటు విని యోగదారులకు సంతృప్తికరమైన సేవ చేయడంలో ఈ విభాగం సత్వరమంగా సమయోచితంగా వ్యవహరించగలదని ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

1973 జులై 7 శనివారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర ఆషాఢ శుద్ధ పంచమి
పంచమి: ఉ॥ 6_06 హ॥ తె॥ రా॥ 9_27
వర్జ్యం: ఉ॥ 7_12 లకు

• • • •

1973 జులై 8 ఆదివారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర ఆషాఢ శుద్ధ అష్టమి
అష్టమి: ఉ॥ 6_00 చిత్త: రా॥ 10_26
వర్జ్యం: ఉ॥ 5_47, తె॥ 4_21

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఆలస్యమైన సంస్కరణ

తెలుగు రచనలో గ్రాంథిక భాషను వాడవలెనా, వ్యావహారిక భాషను వాడవలెనా అన్నది ఆరేడు దశాబ్దాలనాడు ఒక పెద్ద చిచ్చు దాస్పద సమస్య. ఈనాడిది కేవలం గత చరిత్ర.

వచన రచనలో, పెక్కు సందర్భాలలో కావ్య రచనలో, ఈనాడు శిష్ట వ్యావహారికం దాదాపు పూర్తిగా వాడుకలోనికి వచ్చింది. ఆ మాటకు వస్తే, సందర్భౌచిత్యాన్ని బట్టి 'గ్రామ్యభాష' కూడా వాడుకలోనికివచ్చింది.

అయినా, గ్రాంథికభాష ఇప్పటికీపూర్తిగా తొలగిపోలేదు. అది మన యూనివర్సిటీలలో చూరు పట్టుకుని ఇంకా వ్రేలాడుతున్నది.

యూనివర్సిటీలలోకూడా విషయ ప్రధానమైన పాఠ్యపుస్తకాలలోనికి వ్యావహారిక భాష ఎక్కింది. తెలుగు అకాడమీ రూపొందించిన పుస్తకాలలో ఈ భాషనే వాడుకచేయడం జరిగింది. కాని, తెలుగు "ల్యాంగ్వేజ్" పుస్తకాలలో మాత్రం ఇప్పటికీ గ్రాంథిక భాషనే వాడుక చేస్తున్నారు.

ఇప్పుడు "ల్యాంగ్వేజ్" పుస్తకాలతో సహా అన్ని తెలుగు పాఠ్య గ్రంథాలలోను వ్యావహారిక భాషనే ఉపయోగించాలని అప్పారావు కమిటీ సిఫారసుచేసింది. ఇది అభ్యుదయకరమైన సూచన, అభ్యుదయ కాముకులందరు ఆహ్వానించదగు సూచన.

రెండేళ్ళ క్రిందట ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య పాఠ్య పుస్తకాలలోని భాష గ్రాంథికంగా వుండవలెనా, వ్యావహారికంలో వుండవలెనా అన్న విషయమై తగు సూచనలు చేయడానికి ఈ కమిటిని మాజీ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షుడుగా నియమించారు. మూడు యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, ఇతర పండితులు దీనిలో సభ్యులు. ఈ కమిటీ పెక్కుసార్లు సమావేశమై, పెక్కు మంది పండితుల అభిప్రాయాలను సేకరించి, చివరకు తన సిఫారసులను పొందుపరుస్తూ ఒక నివేదికను మొన్న వైస్ ఛాన్సలర్‌కు సమర్పించింది.

నిజానికి ఈ కమిటీ సూచించిన సంస్కరణ ఎన్నడో జరిగిపోయివుండవలసింది, దీనికి ఇంతకాలం పట్టవలసింది కాదు. ఈ ఆలస్యానికి మన భాషాభిమానులు, సనాతనవాదులు కారకులు. విద్యాలయాలలోనికి వ్యావహారిక భాష ప్రవేశిస్తే వాఙ్మయం మైలపడిపోతుందని వారి భయం.

గ్రాంథికభాష మన కుల, మత వ్యవస్థకు, ఫ్యూడల్ వ్యవస్థకు, ఛాందస భావాలకు, అన్ని విషయాలలో ప్రతీప వాదానికి సంకేతంగా నిలిచింది. తక్కిన సాంఘిక విషయాలలో మార్పును నిరోధించిన వారందరు భాషలో మార్పును కూడా నిరోధించడానికి యత్నించారు. అది తమ పీఠాధిపత్యానికి ఎసరుపెడుతుందని వారు భయపడ్డారు.

కాని, గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావుగార్ల నాయకత్వాన వ్యావహారిక భాషావాదం క్రమంగా బలపడింది. అది ఛాందస పండితులకు కాకపోయినా, విద్యావంతులలో అధిక సంఖ్యాకులకు ఆదరణీయమైంది. సృజనాత్మక సాహిత్యంలోని అన్ని ప్రక్రియలను, వాఙ్మయంలోని అన్ని శాఖలను అది వశపరచుకున్నది. పత్రికలు దానికి విశేష ప్రచార మిచ్చాయి. అయినా, చాలకాలంపాటు మనయూనివర్సిటీలుదాన్ని దూరంగావుంచాయి.

సమాజం మారడం సహజం. ఆచార వ్యవహారాలలో, ఆలోచనలలో, విలువలలో, అన్నిటిలో మార్పు కాలానుగుణంగా రాక తప్పదు. అయినప్పుడు, భాషను మాత్రమే మారరాదని శాసించడం కంటె మూర్ఖత్వం మరి లేదు.

అప్పారావు కమిటీ సూచించిన సంస్కరణలను ఆంధ్ర యూనివర్సిటీ ఆమోదించగలదని, వాటి అమలుకు సత్వర చర్యలు గైకొనగలదని ఆశిస్తున్నాము.

ఆంధ్రయూనివర్సిటీ సిండికేట్ ఎన్నికల ఫలితాలు

విశాఖపట్నం, జులై 6— ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్‌కు అకాడమిక్ కౌన్సిల్‌నుంచి జరిగిన ఎన్నికలలో నేడు కామర్స్ శాఖాధిపతి ప్రొఫెసరు కె. వి. శివయ్య, సైకాలజీ శాఖాధిపతి ప్రొఫెసరు కె. రామకృష్ణరావు, చీరాల కాలేజీప్రిన్సిపాల్ శ్రీ కె. జగదీశ్వరరావు ఎన్నికయ్యారు.

మూడు స్థానాలకు 9 మంది పోటీచేశారు. సెనెట్ నుంచి అయిదు స్థానాలకు ఎన్నికలేదు జరుగుతుంది.

వర్షం: శ్రీ సరీన్

కర్నూలు జులై 6— గవర్నరు వలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ ఎక్కడకు వెడితే, అక్కడ వర్షం తుడుస్తున్నది. కర్నూలులో కూడా అంతే జరిగింది.

ముందు సూచనలను ప్రత్యేకించి వర్షం విషయం చెప్పే శక్తి శ్రీ సరీన్‌కు ఉన్నట్టు కనిపిస్తున్నది.

నిరుద్యోగులైన విద్యావంతులకు చిన్న పరిశ్రమలకు అనుమతి పత్రాలు పంచిపెట్టే సమయంలో నేను పందర్శించిన ఇతర ప్రాంతాలలో వర్షం పడింది. అది కొనసాగుతుందని, రేపు మీకుకూడా వర్షం పడుతుందని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఆయన చెప్పిన ఆరుగంటలలో కొద్ది పాటిగా నైనప్పటికి వర్షం పడింది.

ప్రధాని ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

దని ప్రధాని అన్నారు. దేశ పురోభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఏమిటో కూడ నిర్ణయించుకొనడానికి అవకాశం ఏర్పడిందని అన్నారు.

"మనం మన లక్ష్యాన్ని నిర్ణయించుకొని, మార్గాన్ని నిర్ణయించుకొన్నాము. మనం ముందుకు వెళ్ళవలసి వున్నది" అని ప్రధాని అన్నారు.

అయితే, ఈ పురోగమనం కష్టంతో కూడివున్నదని కష్టాలుచూసి భయపడరాదని, వాటిని అధిగమించడానికి స్థిర చిత్తంతో వుండాలని ప్రధాని అన్నారు.

"మన భవిష్యత్తు యువకులపై ఆధారపడి వుంది" అని ప్రధాని అన్నారు. చిన్న చిన్న విషయాలతో యువకులు పరిపక్వతకొన రాదని, ఐదేండ్ల దీర్ఘకాలానికి కష్టపడి పనిచేయాలని ప్రధాని అన్నారు.

"మనం మన ప్రాథమిక దృక్పథం నుంచి మరలకుండా వుండాలి. ఇందిరా గాంధి వున్నదా లేదా అన్నది సమస్యకాదు. లక్ష్యం ఏమిటి అంటే నూతన ఇండియా సృష్టి" అని అన్నారు.

మరింత త్వరితగతిన ప్రగతిని సాధించాలని దానిందామని అయితే, ఇండియా పెక్కు కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చిందని, పరిణామాలు, దుర్నిక్షేపంవలన చిక్కులు మరింతగా పెరిగాయని ప్రధాని అన్నారు.

ఇంతకుపూర్వం బంగ్లాదేశ్ శరణార్థుల సమస్య వొందిని అన్నారు.

న్యాయత్ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు ప్రతిపక్షంనుంచి ప్రతిఘటన కూడ వచ్చిందని ఆమె అన్నారు.

పోషణలోపం అని చెబుతున్న విషయం గురించి ప్రధాని ప్రస్తావించి, ఈ విషయం ఏ సందర్భంలో అన్నదీ ప్రజలు గుర్తించాలని అన్నారు.

అందరికీ న్యాయం సమాన అవకాశాల కల్పన ప్రధాన లక్ష్యంగా వుండాలని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ సమాజానికి నూతన రూపం ఇవ్వడం మన లక్ష్యమని ప్రధాని అన్నారు. ఇందుకు ఆర్థిక, సాంఘిక కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.

ఆహారధాన్యాల దిగుమతి వాణిజ్యం జాతీయకరణ గురించి ప్రధాని ప్రస్తావించి, ప్రజలందరికి ఆహారధాన్యాలు అందుబాటులో వుండేందుకు ప్రభుత్వం ఈ చర్య గైకొన్నదని అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి సభ సమీపంలో ప్రదర్శనలు

బొంబాయి, జులై 6— జాతీయ విద్యార్థి సంఘం పదమూడు నేటి ఉదయం ఇక్కడి బొంబాయి విశ్వవిద్యాలయం పోలువద్ద ప్రధాని శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం చేస్తున్న సమయంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తుకు చెందిన సుమారు 100 మంది వాలంటీర్లు ప్రదర్శనలు జరిపారు.

రాష్ట్రంలో దుర్నీతికి గురైన ప్రాంతాలనుంచి వచ్చిన సుమారు రెండు లక్షల మంది విద్యార్థులను జీతాల చెల్లింపునుంచి మినహాయించాలని వారుకోరారు. పట్టణాలలోను, నగరాలలోను పుట్టుక్క అటువంటి విద్యార్థులకు ఉపశమనం, భోజన సౌకర్యాలు కల్పించాలని కూడా వారుకోరారు.

కాన్వొకేషన్ హాలులోకి జరపంతంగా ప్రవేశించడానికి ప్రయత్నించిన నలుగురు యువకులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

మధ్యప్రదేశ్‌లో కూడా రాజకీయ సంక్షోభం?

ప్రత్యర్థి వర్గం శిబిరంలో సంచలనం

భోపాల్, జులై 6— రాయపూర్ నుంచి మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా ఇక్కడికు రావడంతో ప్రత్యర్థి వర్గం శిబిరంలో సంచలనం హెచ్చింది.

శ్రీ పేథి మంత్రి వర్గాన్ని కూలత్రోయడానికి వీలు శ్రీ డి.పి. మిశ్రాతో కలసి ఎట్టి వ్యూహం పన్నుతున్నారో వెల్లడి కావడం లేదు. శ్రీ శుక్లా, మాజీ ఆహారశాఖామంత్రి శ్రీ గౌరీశంకర్ జబల్‌పూర్‌లో ప్రత్యర్థి వర్గం నాయకుడు శ్రీ డి. పి. మిశ్రాతో సంప్రతింపులు జరిపి ఇక్కడికు వచ్చారు.

వచ్చే 23 వ తేదీన అసెంబ్లీ సమావేశం ప్రారంభమవుతుంది. అప్పుడుగాని లేదా పదిరోజులవాటు జరిగే అసెంబ్లీ సమావేశం ముగిసేలోపుగాని బలాబలాలను తేల్చుకొనాలని ప్రత్యర్థివర్గం వ్యూహమని వదంతిగా వుంది.

ముఖ్యమంత్రి శ్రీ పేథి కడచిన నెల 29 వ తేదీ నుంచి రాష్ట్ర రాజధానిలో లేరు. ఆయన నేడో, రేపో రాష్ట్ర రాజధానికి తిరిగి వస్తారు. ప్రత్యర్థివర్గాన్ని సవాలుచేయడానికి అధికారవర్గం ఎట్టి ప్రయత్నాలు చేస్తున్న మాటవలు కానరావడంలేదు.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం శ్రీ పేథిని సమర్థిస్తున్నట్టు ప్రత్యర్థివర్గం అర్థం చేసుకుంటున్నది.

నాయకత్వం మారాలనే కోర్కెను అమోదించడానికి ముందు కొత్త నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకొనాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆదేశించితే ప్రత్యర్థి వర్గం ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తుంది. శ్రీ పేథి స్థానానికి మరొక నాయకుడు ఎన్నుకొనడం విషయంలో తమకు తీవ్ర అభిప్రాయభేదాలున్నట్టు ప్రత్యర్థివర్గం వారు బాహాటంగా అంగీకరిస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ నిన్న గవర్నరును కలుసుకొన్నారు.

కేంద్ర రక్షణోత్పత్తి శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్‌శుక్లా భోపాల్ పందర్శనకు రాకపోయి ప్రాధాన్యంవుందని అంటున్నారు.

ఆయన పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ పార్టీలోని అంతరంగిక విషయాలపై వ్యాఖ్యానించడానికి విరాకరించారు.

కాను తరచు మధ్య ప్రదేశ్ పందర్శించడం ముఖ్యమంత్రి పదవిని ఆశించకోవడం అని అన్నారు. శ్రీ విద్యాచరణ్‌శుక్లా, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా సోదరుడు భోపాలిలో యువజన కాంగ్రెసు సమావేశంలో శ్రీ వి. సి. శుక్లా ప్రసంగిస్తూ కాంగ్రెసు పంక్తిలో ప్రవేశించిన అసంతృప్త వాదశక్తులను ఏరివేసే కార్యక్రమాన్ని అధిష్ఠానవర్గం ప్రారంభించిందని అన్నారు.

ఇండియాలో ప్రథమంగా యాక్యుపంక్చర్ పద్ధతి ఆపరేషన్

బొంబాయి, జులై 6— శస్త్ర చికిత్స సమయంలో రోగికి సాధారణంగా ఇచ్చే మత్తుమందు సాధ్యపడనప్పుడు చైనాలో సూదులు గుచ్చే పద్ధతి (యాక్యుపంక్చర్) చాలాకాలంగా అమలులో వుంటున్నది.

ఈ పద్ధతిని ఇప్పుడు మొట్టమొదటి సారిగా ఇండియాలో అమలులో పెట్టారు.

ఈ యాక్యుపంక్చర్ పద్ధతి వినియోగించి ఇక్కడి ప్రభుత్వం ఆసుపత్రిలో 70 ఏండ్ల వృద్ధునికి ఆపరేషన్ చేశారు. ఇది హెర్నియా ఆపరేషన్. జపాన్, ఇరవై తొమ్మిది ఆసియా దేశాలు పర్యటించి, అక్కడ ప్రత్యేక శిక్షణ పొందివచ్చిన డాక్టర్ శ్రీమతి డాలీ గుర్బక్సాని యాక్యుపంక్చర్ నిపుణురాలుగా ఎనిచేశారు. శస్త్రచికిత్స డాక్టర్ ఎస్. ఎల్. జోషీ చేశారు.

కాను వాలుగు సూదులు వాడానని, వాటిలో (నాడీల్) మూడింటిని ఎక్కువకాలు పైన, ఒకటి ఎడమచేతికి గుచ్చానని, ఇవి నిర్దిష్టమైన పాయింట్స్‌పై గుచ్చడం జరిగిందని, ఈ పాయింట్స్‌కు స్పందన కలుగజేసేందుకు 200 మిల్లీయాంపీర్ ఎలెక్ట్రిక్ కరెంటు వాడామని శ్రీమతి గుర్బక్సాని అన్నారు.

ఈ పద్ధతి జయప్రదంగా అమలుజరిగిందని, రోగి ఆపరేషన్ సమయంలో హుషారుగా వుండేవలెనే వున్నదని, ఆపరేషన్ జరిగిన 41 నిమిషాలపేపు ఆయన ఎట్టిదాని "కీరీ" కాలేదని ఆమె చెప్పారు.

నాడీల్స్ గుచ్చిన తరువాత 15 నిమిషాలకు ఆపరేషన్ ప్రారంభమైనదని చెప్పారు.

ఫ్రెంచిబ్యాంకి రేటు హెచ్చింపు

పారిస్, జులై 6— ఫ్రెంచి బ్యాంకి రేటును నేడు 7.5 శాతంనుంచి ఎనిమిది శాతానికి పెంచినట్లు నేడిక్కడ ప్రకటించారు.

"ధరల వ్యతిరేక కార్యాచరణ సమితి"

అయిదు ప్రతిపక్ష పార్టీలతో హైదరాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 6— అకాశాన్నంటుతున్న ధరలను అరికట్టేందుకు, నిల్లబడారులోని సరకులను బయటపెట్టేందుకు ప్రజల సహకారంతో బండ్లు, హల్తాళ్లు, ఊరేగింపులు జరపడానికి అయిదు ప్రతిపక్ష పార్టీలు జంటనగరాలలో "ధరల వ్యతిరేక కార్యాచరణ సమితి"ని ఏర్పరచాయి.

ఈ సమితిలో సి.పి.ఐ., మార్క్సిస్టు, సోషలిస్టు, మజ్లిస్, తెలంగాణా ప్రజాసమితి పక్షాలు.

సమితి కన్వీనర్ శ్రీ సిరలీసింగ్ లస్కరి పత్రికలవారితో మాట్లాడుతూ, 1970 నాటికన్న ప్రస్తుత ధరలు 130 శాతం, 1966కన్న 300 శాతం పెరిగాయన్నారు.

ప్రభుత్వంకూడా నిస్సహాయ స్థితిలో వుండడం, దొంగవ్యాపారులకు మరింత అవకాశం కల్పించినదయిందని ఆయన అన్నారు.

సమితి తరపున ప్రతినిధివర్గం ఒకటి గవర్నరు సహాదారు శ్రీ వి. శ. రావుకు ఒక జ్ఞాపన పత్రం విన్న ఇచ్చింది. అయితే, ఆయననుంచి తమకు ఎట్టి సహకారం లభించలేదని శ్రీ లస్కర్ వివరించారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ అమరేశ్‌రాం (సి. పి. ఐ.) శ్రీ భాస్కరరావు (సి. పి. ఎం.), శ్రీ బి. సత్యనారాయణరెడ్డి (టి. పి. ఎస్). శ్రీ గులాం గౌస్‌ఖాన్ (ముస్లిమ్). శ్రీ సీతలసింగ్ లస్కర్ (ఎస్.పి.) పాల్గొన్నారు.

ధరల పెరుగుదలవల్ల ప్రజలు కష్టనష్టాలకు గురవుతున్నారు. దుర్బలమైన రేషనింగ్ ప్రవేశపెట్టడాన్ని ప్రభుత్వం విరాకరిస్తున్నందుకు విరివనగా అభివిక్షేపమి తి గవర్నరు సహాదారు శ్రీ వి. శ రావుకు విజ్ఞప్తిపత్రం సమర్పించింది.

దొంకు వ్యాపారాన్ని జాతీయం చేయడానికి ప్రభుత్వం తన స్థిర నిర్ణయాన్ని ప్రకటించి, మధ్య దళారులపై తగు చర్య తీసుకోనందుకు వారు విరివనగా వ్యక్తం చేశారు. పబ్లిక్ కార్పొరేషన్ కూడా ధరలు పెంచడంలో మిల్లర్లకే సహాయ పడుతున్నదని వారు ఆరోపించారు.

బియ్యం ఒక రూపాయి, గోధుమలు 90 పైసలు, జొన్నలు 70 పైసలు, వంట నూనెలు నాలుగు రూపాయలకు కిలో వంతున అమ్మించాలని వారు కోరారు.

బ్లాక్ మార్కెట్ చేస్తున్నవారిపై ఫిర్యాదు చేసినందుకు పోలీసులు ఫిర్యాదుదారులపైనే కేసులు పెట్టిన సంఘటనలు కూడా వున్నట్లు శ్రీ లస్కర్ తెలియజేశారు.

ధరలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడానికి ఈ నెల 12వ తేదీన నగరాలయం ముందు "ధరిణ". జులై 11న ర్యాలీ ఏర్పాటుచేసినట్టు సమితి కన్వీనర్ ప్రకటించారు.

రువాండాలో ప్రభుత్వం సైన్యం హస్తగతం

కిగాలి, జులై 6— రువాండాలో సైన్యం నేడు ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకొన్నది.

అల్లర్లలోలాకు గురియైన ఈ చిన్న దేశంలో సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి తిరుగుబాటు రక్తపాత రహితంగా జరిగింది.

సెనెగల్ గార్డుకు కమాండర్‌గా వుంటున్న జనరల్ హబ్యాగామాన వాయకత్వాన సైన్యం ప్రెసిడెంట్ గ్రిగరి కాయిబాండాను, ఆయన మంత్రిమండలిని అరెస్టుచేసి కిగాలి రేడియో కేంద్రాన్ని, ప్రభుత్వ భవనాలను స్వాధీనం చేసుకొన్నది. దుకాణాలను మూయించింది.

రువాండా ప్రసంతంలో నిదుపేద దేశాలలో ఒకటి. అధికాలు ఎక్కువ జన సంకీర్ణతగల దేశం.

ఉత్తర కేరళలోని తెంబెరీలో 1971 డిసెంబర్‌లో చెలరేగిన అల్లర్లలోలాకు మతకలహాలే కారణమని ఏక సభ్య విచారణ సంఘం నిర్ణయించినట్టు కొచ్చిన్ వార్త.

కేరళలో రాజకీయ పరిస్థితి

చర్చలకై రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల ఢిల్లీ పయనం

త్రివేంద్రం, జులై 6— కేరళలో రాజకీయ పరిస్థితి గురించి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో చర్చలు జరిపే నిమిత్తం కేరళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంథోని, హోం మంత్రి శ్రీ కె. కరుణాకరన్, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. సి. థామస్ త్వరలో ఢిల్లీ వెళతారు.

రాష్ట్ర మంత్రివర్గంలోని కాంగ్రెస్ మంత్రులు రెండున్నర గంటల పేపు సమావేశమైన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు. వారు కేంద్ర హోం శాఖ పేట్ మంత్రి శ్రీ పంతతో కూడా నేడు చర్చలు జరిపారు.

ఈ నెల 7,8 తేదీలలో తాము ఢిల్లీ వెళ్ళనున్నట్టు శ్రీ ఆంథోని పత్రికలవారికి తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఎర్నాకులంలో జరగవలసిన రాష్ట్ర పి.సి.సి. కార్యవర్గం సమావేశం వాయిదా వేసినట్టు ఆయన చెప్పారు.

196 తామ్రఫలకాలపై రామచరితమానస్

ఇండోర్ యువకుని నైపుణ్యం

భోపాల్, జులై 6— లోహపాత్రలపై పేర్లు చెక్కి పొట్టపోసుకొనే వ్యక్తి గోస్వామి తులసీదాస్ త్రాసిన రామచరిత మానస్ గ్రంథాన్ని చిత్రాలతోసహా తామ్రపలకాలపై చెక్కిన ఘనతం తెలియవచ్చింది.

ఇండోర్‌కు చెందిన 31 సంవత్సరాల యువకుడు శ్రీ గజానందమిశ్రా అయిదున్నర నెలలో తన లక్ష్యాన్ని సాధించాడు.

తూ: పీరాడు చతుర్థ శత జయంత్యుత్సవం సందర్భంగా ఆ యువకుడు తామ్రపలకాలపై రామచరితమానస్ వ్రాశాడు.

మొత్తం 196 తామ్రపలకాలు అవసరమైనాయి. వాటి బరువు 60 కిలోగ్రాములు.

8, 9 తేదీలలో శ్రీ సరీన్ గుంటూరు జిల్లా పర్యటన

హైదరాబాద్, జులై 6— రాష్ట్ర గవర్నరు వలహాదారు శ్రీ సరీన్ ఈ నెల 8, 9 తేదీలలో గుంటూరు జిల్లాలో పర్యటిస్తారు.

ఈ పర్యటనలో ఆయన మాచెర్ల, రెంటచింతల, గురజాల, కారెంపూడి, అగ్నిగుండాల, నరసారావుపేట, వత్తెనవల్లి, ఉప్పలపాడు, పేరేచర్ల, నల్లపాడు గ్రామాలు సందర్శిస్తారు.

లోటు బడ్జెట్ విధానం పరిమితంగా అమలు

ప్రభుత్వం తగుచర్యలు గైకొంటున్నట్టు ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 6— లోటు బడ్జెట్ విధానాన్ని తగు పరిమితులలో పుంజదానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఆర్థిక మంత్రిత్వశాఖ పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో తెలిపారు.

ప్రత్యేక చెలామణి, ప్రభుత్వం వ్యయం విషయంలో ప్రభుత్వం వహించుకున్న పరిమితిలో వ్యవహరిస్తున్నదని శ్రీ చవాన్ వివరించారు.

చర్చ సందర్భంలో పెక్కు సంగతి పక్షాలు లోటు బడ్జెటు విధానాన్ని అరికట్టడానికి చర్యలు గైకొనాలని కోరారు. అసంతృప్తి బడ్జెటును తీసుకురావాలని కొందరు కోరారు.

ఆహారధాన్యాల దిగుమతి వాణిజ్య జాతీయీకరణలని శ్రీ చవాన్ ప్రస్తావించి, ఈ విధానం నుంచి వెనుకకు వెళ్ళే పరిస్థితి లేదని అన్నారు. అయితే పరిస్థితి సంపన్నమైనంతవరకు ధరలను అదుపులో వుంచలేమని ప్రభుత్వానికి తెలుసునని అన్నారు.

అవసరమైన ఆహారధాన్యాలను ప్రభుత్వం దిగుమతిచేసుకొనగలదని అన్నారు. అయితే, ఆహారధాన్యాల లభ్యతపై ధరల పెరుగుదల ఆధారపడి వుందని అన్నారు.

ఆర్థిక పరిస్థితిపై సాధారణ చర్చ జరిగింది.

అక్రమంగా రవాణాచేయబడుతున్న గంధంచెక్క పట్టివేత

హైదరాబాద్, జులై 6— చిత్తూరు జిల్లా పారెస్టు అధికారి శ్రీ అన్వర్ హుస్సేన్ తన సిబ్బంది సహాయంతో, మినూరుకు అక్రమంగా రవాణాచేయబడుతున్న 15 వందల రూపాయల విలువగల గంధం చెక్కను పట్టుకున్నారు.

అల్వారా, జులై 6— కెనడా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఇండియాకు 5.43 కోట్ల డాలర్లు వడ్డీలేకుండా ఋణంగా యిచ్చింది.

అల్జీరియా ప్రెసిడెంట్ ప్రత్యేక దూత ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జులై 6— అల్జీరియా ప్రెసిడెంట్ బౌమెదిన ప్రత్యేక దూత శ్రీ మహమ్మద్ యాజిద్ ఢిల్లీకి వచ్చారు. నిన్నరాత్రి ఇక్కడికి రాగానే వ్యక్తిగత విలేకరులతో మాట్లాడుతూ, తమ దేశంలో సెప్టెంబర్ చివరన జరగనున్న అలీన రాజ్యాల సదస్సు గురించి చర్చలు జరపడమే ఇంతేలూరు తన రాక ప్రధానోద్దేశమని చెప్పారు.

ప్రెసిడెంట్ బౌమెదిన్ నుంచి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి తాను ఒక సందేశాన్ని తీసికొనివచ్చినట్టు కూడా ఆయన తెలిపారు.

ఇండియావారు పాకిస్తాన్ లేఖ

(1 వ పేజీ తరువాయి)

వాతావరణానికి ముప్పు వస్తుందని ప్రెసిడెంట్ బుట్టో ఆ లేఖలో వివరించారు.

ఉపఖండపు అనుబంధంగా పేర్కొనితే పాకిస్తాన్ ప్రయోజనాలకు అనుబంధంగా వుండగలదని భావించి ఆ లేఖలో బంగ్లాదేశ్‌ను గుర్తించే హక్కును ప్రభుత్వానికి వుండగలదని ప్రెసిడెంట్ బుట్టో తెలిపారు.

యుద్ధ ఖైదీలను, స్వాధీనంలోవున్న పౌరులను వెంటనే విడుదల చేసేవరకు బంగ్లాదేశ్‌ను గుర్తించే ప్రయత్నాలు ప్రభుత్వం కర్తవ్యమని, విచారణ జరపకుండా దాన్ని ఒప్పేసుకోడానికి తృప్తిచేయ వలసివుందని ఆయన అన్నారు.

కాశ్మీరు రాష్ట్రాంగం కింద, వచ్చే ఆగస్టు 14వ తేదీనుంచి అసెంబ్లీకి వచ్చే శాశ్వత రాష్ట్రాంగం కింద బంగ్లాదేశ్‌ను గుర్తించే హక్కును ఆసెంబ్లీకి ఇవ్వడం సముచితమా అన్న విషయంలో సుప్రీంకోర్టు తీర్పునివ్వాలని ప్రెసిడెంట్ బుట్టో కోరారు.

రెండు రాష్ట్రాంగాలకు బంగ్లాదేశ్‌ని "తూర్పు పాకిస్తాన్"గా పేర్కొనడం ప్రెసిడెంట్ బుట్టో ఈ సమస్యలో సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరారు.

న్యాయపరమైన చిక్కులను ప్రెసిడెంట్ వివరించగలిగారని. ఇది జాప్యం చేయడానికి ఎత్తుగడ అని విరోధులు వ్యాఖ్యానిస్తున్నారు. రెండు వారాల పాటు విదేశ పర్యటన జరపవలసివుండగా ఈ విధంగా ప్రెసిడెంట్ బుట్టో ఎత్తుగడ వేశారని అంటున్నారు.

ప్రెసిడెంట్ బుట్టో ఈనెల 12 వ తేదీన రోమ్‌కు బయలుదేరి వెళతారు. అక్కడ నుంచి ఆపరేషన్ జోజాపాటు అమెరికాలో పర్యటించడానికి వెళతారు. వచ్చే 26 వ తేదీలోపు ఆయన తిరిగి పాకిస్తాన్‌కు రారు.

యుద్ధఖైదీల విచారణ బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ తన పౌరులుగా స్వీకరించాలని పట్టుబడుతున్నందువలన ఇండో-బంగ్లా సంయుక్త ప్రకటన చిత్తుకాగితాలలోచేసిన ప్రకటన కాదని ప్రెసిడెంట్ బుట్టో అభిప్రాయపడుతున్నారు.

బంగ్లాదేశ్‌లో ఎంతమందిని తాము అంగీకరించేది సంప్రతింపులద్వారా తెల్సుకొనవలసి వుందని ప్రెసిడెంట్ బుట్టో కొందరు అమెరికన్ పత్రికా విలేకరులతో అన్నారు.

తాను అమెరికానుంచి ఈ నెలాఖరులో తిరిగివచ్చిన తరువాత ఇండియాతో సంప్రతింపులు జరుగుతాయని ఆయన అన్నారు.

ఉపఖండంలో శాంతి పరిరక్షణ అవసరాన్ని ఇండియా, పాకిస్తాన్‌లు రెండు గుర్తించాయని అన్నారు. "ప్రతిష్టంభన తొలగిపోవాలని బంగ్లాదేశ్‌లోని ప్రజలు కూడా కోరుకున్నట్టు నేను ఎంటున్నాను" అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించాలనే సూత్రాన్ని పాకిస్తాన్ ఆమోదించిందని, బంగ్లాదేశ్‌ను గుర్తించే అధికారం వుందని స్వీకరించి తీర్పునివ్వాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రతిపాదించగలమని ఆయన అన్నారు.

ఢాకాలో యుద్ధఖైదీల విచారణ జరిగితే దానివలన సమస్య మరింత క్లిష్టమవుతుందని ప్రెసిడెంట్ బుట్టో అన్నారు.

యుద్ధ నేరాలకు పాల్పడినవారు లేకుండా యుద్ధఖైదీలందరిని విడుదల చేయడం బంగ్లాదేశ్ గుర్తింపుకు ముందు జరగవలసిన పని అని, అది తన ఆందోళన అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌తో మంచి సంబంధాలు కలిగివుండడం పాకిస్తాన్‌కు ప్రయోజనకరమని కూడా ఆయన అన్నారు. అయితే, పాకిస్తాన్‌లో, ముఖ్యంగా విద్యార్థులలో ఇందుకు వ్యతిరేకంగా బలమైన అభిప్రాయాలున్నాయని ఆయన అన్నారు.

మానవతా సమస్యలపై చర్చలకు పాకిస్తాన్ సమ్మతి

విదేశాంగశాఖ పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 6— యుద్ధంవల్ల వాటిల్లిన మానవతా సమస్యలపై అధికారుల స్థాయి సంభాషణలలో ప్రస్తావన తీసికొని రావడానికి పాకిస్తాన్ అంగీకరించింది.

విదేశాంగ శాఖ పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో సభ్యులకు ఈ విషయం అందజేసినట్టు తెలుస్తున్నది.

శ్రీ స్వర్ణసింగ్ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

భారత - బంగ్లాదేశ్‌లు సంయుక్తంగా ఏప్రిల్ 17వ తేదీన చేసిన ప్రతిపాదన కేంద్ర మానవతాసమస్యలపై చర్చించడానికి పాకిస్తాన్ సమ్మతించినట్టు జూన్ 29వ తేదీన పాక్ మంత్రి శ్రీ అజీజ్ అహమ్మద్ శ్రీ స్వర్ణసింగ్‌కు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రధాని ఇందిర ప్రత్యేక దూత సుధాకా పంపడంలో గల ఉద్దేశాన్ని సభ్యులకు శ్రీ స్వర్ణ

విశాఖ జిల్లాలో తొలకరి వర్షాలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, జులై 6— విశాఖ జిల్లాలో తొలకరి వర్షాలు ప్రారంభమైనాయి. గత రెండు రోజులుగా విశాఖపట్నంలో వర్షం పడుతున్నది. ఈ వర్షాలు మాగాణి, మెట్ట పంటలకు బాగా ఉపయోగపడతాయని భావిస్తున్నారు.

నక్సలైట్ ఖైదీలతో ఇంటర్వ్యూ సమస్య

నక్సలైట్ ఖైదీలతో ఇంటర్వ్యూ సంపాదించడానికి సంబంధించి సెంట్రల్ జైలు అధికారులు అనుసరిస్తున్న కొత్త పద్ధతివల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని పార్వతీపురం నక్సలైట్ కేసులో ముద్దాయిల తరపు న్యాయవాది శ్రీ ఎస్. గాంధారరెడి తెలియచేశారు.

విందితులైన ఖైదీతో ఇంటర్వ్యూ సంపాదించడానికి, విచారణ జరుపుతున్న మేజిస్ట్రేట్ కోర్టులో న్యాయవాది పిటిషన్ దాఖలు చేసుకోవాలని, అంతట మేజిస్ట్రేట్ ముద్దాయిల తరపు న్యాయవాదులకు ఇంటర్వ్యూకు అనుమతి ఇవ్వడానికి అభ్యంతరం ఏమున్నా వున్నదే మో తెలియజేయవలసిందని సెంట్రల్ జైలు అధికారులకు నోటీసు జారీచేస్తారని శ్రీ రెడ్డి చెప్పాడు.

ఇది కొత్త విధానమని, ఇంతకుముందెప్పుడు ఇలాంటి విధానం లేదని, ఇందువల్ల అనేక ఇబ్బందులు, కాలయాపన జరుగుతుందని శ్రీ రెడ్డి చెప్పాడు.

నక్సలైట్ కుట్రకేసుకు సంబంధించిన విచారిస్తున్న మేజిస్ట్రేటు విందితులైన ఖైదీలతో ఇంటర్వ్యూలకు వారి తరపు న్యాయవాదులకు ఉదారంగా అనుమతి ఇస్తున్నారని, హైకోర్టుకు సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ శ్రీ కపాడియా పిటిషన్ పెట్టుకున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

బహుశా దాని పరిణామంగానే, విందితులైన ఖైదీలతో ఇంటర్వ్యూకు, వారి తరపు న్యాయవాదులకు అనుమతి ఇచ్చే ముందు, తెందుకు తమ అభ్యంతరం లేదని సెంట్రల్ జైలు అధికారుల నుంచి తెలుసుకొనవలసిన వుందని మేజిస్ట్రేట్‌ను జిల్లా జడ్జి కోరినట్టు తెలుస్తున్నది.

వింబుల్డన్ ఫైనల్స్‌లో మెట్రెవిల్లి, కొడెస్

లండన్, జూలై 6— 6— సోవియెట్ యూనియన్‌కు చెందిన అలెక్సీ మెట్రెవిలి, చెకోస్లావాకియా ప్లేయర్ జాన్ కొడెస్ వింబుల్డన్ టెన్నిస్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

వీరు ఇరువురు రేపు జరిగే ఫైనల్ మ్యాచ్‌లో ఆడతారు. ఫైనల్స్‌కు ఇరువురు యూరోపియన్స్ చేరడం 37 సంవత్సరాలలో ఇదే మొదటిసారి.

నిన్న జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో మెట్రెవిల్లి అమెరికా ఆలెక్స్ మేయర్‌ను ఓడించాడు. 6-3, 3-6, 6-3, 6-4 స్కోర్లతో ఈ విజయం సాధించి మెట్రెవిల్లి వింబుల్డన్ పురుషుల ఫైనల్స్‌కు చేరుకున్న మొట్టమొదటి రష్యన్ అయినాడు.

మరొక సెమీ ఫైనల్ మ్యాచ్‌లో చెకోస్లావాకియాకు చెందిన కొడెస్ బ్రిటిష్ యువకుడు, రోజర్ టేలర్‌ను 8-9, 9-7, 6-7, 6-4, 7-5 స్కోర్లతో ఓడించాడు.

98 సంవత్సరాలు నిండ్లున్న టెన్నిస్ సింగిల్స్ పోటీల చరిత్రలో రెండు కమ్యూనిస్టు దేశాల ప్లేయర్స్ ఫైనల్స్‌లో తలపడడం ఇదే మొదటిసారి.

రాశిఫలం

7-7-1973 శనివారం

శ్రీ ప్రమాదీచ ఆషాఢ శుద్ధ అష్టమి శనివారం. హస్తా నక్షత్రం. వ్రత సమయిన మంచిరోజు కాదు. నూనెగింజలు నాటవచ్చు.

మేషం: ఈ రోజు బాగా సంతోష ధైర్యాలిస్తుంది. ప్రారంభించిన పనులు అన్ని హంగులతో. ముందుకు నడుస్తాయి. అప్పులిస్తే, మీదు యిచ్చింది వసూలు. వృత్తిలో లాభకరం.

వృషభం: ఈ రోజు సమృద్ధమయిన సత్ఫలితమిస్తుంది. శుభ సంతోషకార్యాలు జరుగుతాయి. మధ్య మధ్య చిక్కులు లేకపోతే వారుండకపోరు. అయినా, మీదు పట్టు వదలరు.

మిథునం: అప్పు పెట్టడానికి, డబ్బు అమరించడానికి వస్తువులు. హంగులు లోటులేకుండా వుంటాయి. వృత్తి, వ్యాపారాలలో కూడా వుండవారు, చేయవలసినంత సహాయం చేయరు.

కర్కాటకం: దైవానుకూలత ఎక్కువవున్న రోజు. ప్రయత్నించిన పనులలో ఒకటి రెండు వెదినా, తిరిగి మరొక విధంగా అవి పూర్తి అవుతాయి. కుటుంబంలో సంతృప్తి ఎక్కువ.

సింహం: ఉద్యోగంలో ఈ రోజు ప్రోత్సాహకరంగా వుంటుంది. సహాయం చేయవలసినవారు చేస్తారు. కోర్టు కచేరీలలో గెలుస్తారు. గౌరవం పొందుతారు.

కన్య: డబ్బు విషయంలో మీకు కలిగిన ఆందోళన అప్రయత్నంగా తొలగుతుంది. విరోధులుండరు. అనుకూలమైన కోర్టులో విజయవంతంగా వుంటుంది.

తుల: దయాస్వభావంవల్ల, కక్షికి మిగిలిన బాధ్యతలు నెత్తిన పెటుకొంటారు. అతి శ్రమతో వాటిని నిర్వహిస్తారు. వృత్తిలో గౌరవం, ఆదాయం పెరుగుతాయి. వ్యవహార విజయం.

వృశ్చికం: మీతో కలిసికట్టుగావుండవలసిన మిత్రులు, అభిమానులు మీ మనస్సును నొప్పిస్తారు. ఈ రోజు త్రివ్వట ఎక్కువ. అధికారులు వ్యవహారాలలో సహాయం చేస్తారు.

ధనుస్సు: పెద్దల దగ్గరో ఉండే వ్యక్తులు కొందరు మీకు ప్రయోజనం లేకుండా పలువుతూ వుంటారు. వ్యాపారాలు మారుస్తారు. సుఖం తక్కువ.

మకరం: వ్యాపారాలలో, డబ్బు సంబంధంలో కలతలు కలుగుతాయి. అయినా, ఆ కలతలను మీదు పర్దుబాటు చేసారు. ఈ రోజు పట్టుదల కోపం దండగలు పెడతాయి. పైత్య ప్రకోపాలు.

కుంభం: ముఖ్యమయిన కుటుంబ సమస్యలమీద మీరు శ్రద్ధ చూపాలి. వ్యవహారపు గొడవలు క్రమంగా అణగుతాయి. అధికారం, హోదా వస్తాయి. కుటుంబకార్యాలు నిర్వహిస్తారు.

మీనం: నిన్నటి మాదిరిగానే ఈ రోజు కూడా సంతృప్తికరంగానే వుంటుంది. ఉద్యోగ, వ్యాపారాలు ప్రశాంతంగా, సంతృప్తికరంగా సాగుతాయి. పాటవారిలో గౌరవం సంపాదిస్తారు.

—"మిహిరశ్రీ"

కర్నూలుజిల్లాలో అభివృద్ధి పథకాలు

కల్లూరువద్ద హరిజనుల ఇళ్ళ స్థలాలకు శ్రీ సరీన్‌చే 600 పట్టాలు ప్రదానం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

కర్నూలు, జులై 6—సమాజంలో వెనుకబడిన హరిజనవర్గాలకు తొట్టతొలుదేమే కేంద్రప్రభుత్వం సహకారమని రాష్ట్ర గవర్నరు సంహాదాడు శ్రీ హెచ్. పి. సరీన్ నిన్న కల్లూరువద్ద హరిజనులకు, అర్హతగా వెనుకబడిన వర్గాలకు 600 ఇళ్ళ స్థలాలకు పట్టాలు ప్రదానం చేస్తూ చెప్పాడు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వ్యయంతో నివేశన స్థలాలను సేకరించి వారికి ఉచితంగా ఇస్తున్నదని, నిర్మించిన ఇళ్ళకు మాత్రం ధనం చెల్లించవలసి వుంటుందని శ్రీ సరీన్ చెప్పాడు. వాయిదాలలో ఆ మొత్తాన్ని తిరిగి క్రమంగా చెల్లించాలని అయన అన్నాడు.

కష్టపడి పనిచేసి, పిల్లలను విద్యావంతులను చేసే, వారే సంతోషంగా ఆ మొత్తాలను చెల్లిస్తారని గవర్నరు సంహాదాడు అన్నాడు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కలెక్టర్ శ్రీ టి. ఎస్. ఆర్. రావు అధ్యక్షత వహించాడు. పేదప్రజలలో సాధ్యమైనంత మందికి ఇళ్ళస్థలాలు కల్పించడానికి 3 6 లక్షల రూపాయల వ్యయంతో 32 ఎకరాల భూమి సేకరించినట్టు శ్రీ రావు తెలియజేశారు.

జిల్లా షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తరగతుల సహకార గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ శ్రీ కె. రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం

నిన్న మధ్యాహ్నం ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో వివిధ కోఆపరేటివ్ సొసైటీల సభ్యుల సమావేశంలో శ్రీ సరీన్ ప్రసంగించాడు. విచక్షణగల కార్యక్రమాన్ని, అనుసరించి ఈ జిల్లాకు నిర్ణయించిన 900 టాలా తక్కువని, ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ ప్రాతిపదికపై కనీసం 2000 పండాలని ఆయన అన్నాడు.

లోగడకంటే ఎక్కువమంది పండితున్నందుకు శ్రీ సరీన్ రైతులను అభినందించాడు. స్వయం ఉత్పాదకత్వాన ఎత్తకాలు అమలు జరపడంలో కర్నూలు జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలోవుందని చెప్పాడు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జయచంద్రుడు మాట్లాడుతూ, స్వయం ఉపాధికల్పన పథకాలకు కేంద్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు కేటాయించినది. అందులో ఆంధ్రప్రదేశ్ వాటా అరు కోట్లరూపాయలని తెలియజేశారు. 40 వేలమందికి ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనదని చెప్పారు. కర్నూలు జిల్లాలో 430 మందికి 57.85 లక్షల రూపాయలమేరకు ఋణాలు మంజూరు చేసినట్టు అయన పేర్కొన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ శ్రీ టి. ఎస్. ఆర్. రావు మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పించిన అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని విరుద్యోగులైన విద్యావంతులను కోరాడు.

శ్రీ సరీన్ మహిళలకు కుట్టు మిషన్లు, విరుపేదలకు టైప్‌రైటింగ్ మిషన్లు, రజకులకు ఇస్త్రీ పెట్టెలు పంచిపెట్టాడు. కోవ రేటివ్ సొసైటీలోని డ్రయింగ్లకు టార్పాలిన్లు కూడా ఇచ్చాడు.

ఆదోనిలో సైకిల్ రిక్షా కార్మికుల సొసైటీ

ఇక్కడకు సుమారు 62 కిలోమీటర్ల దూరంలో వున్న ఆదోనివద్ద రామాంజనేయ సైకిల్ రిక్షా కార్మికుల సొసైటీకి శ్రీ సరీన్ నిన్న ప్రారంభోత్సవం చేశాడు. ఒక్కొక్కటి 700 రూపాయలు విలువజేసే సుమారు 50 రిక్షాలను అయన కార్మికులకు అందజేశాడు.

కానవట్టుడు శ్రీ హెచ్. సత్యనారాయణ, వి. కృష్ణప్ప, శ్రీ టి. జి. వసంతగుప్త, ఇతరులు శ్రీ సరీన్‌కు స్వాగతం చెప్పారు.

హిందూపుర్ షా ఆదోని అప్పు, సైన్స్ కళాశాల స్థాపించి, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్, మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ పేటా కృష్ణప్ప శ్రీ సరీన్‌కు సమావేశంలో సమర్పించారు.

శ్రీ సరీన్ ఆదోనినుంచి సుమారు 10 మైళ్ళదూరంలోవున్న కపతి గ్రామంవెళ్ళారు. అక్కడ 164 మందికి 800 ఎకరాలు 214 పట్టాలు పంచిపెట్టారు. ఈ భూములు సహకార వ్యవసాయ సంస్థ క్రింద సాగు చేస్తారు. స్వేచ్ఛయత్న, ఇతరవసతులు కూడా గవర్నరు సహకారాలు పంచిపెట్టారు.

తరువాత బహిరంగ సభలో ప్రసంగించారు. సభకు కలెక్టర్ శ్రీ టి. ఎస్. ఆర్. రావు అధ్యక్షత వహించారు. ఆకోని సమితి అధ్యక్షులు శ్రీ టి. జి. వసంతగుప్త స్వాగత వచనం సమర్పించారు.

అక్కడనుంచి శ్రీ సరీన్ చింతకుంట గ్రామంవెళ్ళి, 42 వేల జనాభాలగిన 20 గ్రామాలకు మంచినీరు సప్లయి చేసే పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

తరువాత పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎల్. శివరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పి. లక్ష్మీకాంతరెడ్డి స్వాగతం చెబుతూ, ఈ పథకం నిర్వహణకు ధనం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. రామచంద్రరావు వివేచిక సమర్పించారు.

శ్రీ సరీన్ ప్రసంగిస్తూ, నిర్వహణ వ్యయాన్ని ప్రభుత్వం భరించడం సాధ్యం కాదని చెప్పారు. ఈ పథకం క్రింది రెండు, మూడు గ్రామాలు రాకపోవడం పట్ల అయన విచారం వ్యక్తంచేసి, వాటికి కూడా మంచి నీరు సప్లయి చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయని చెప్పారు.

సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ రాజగోపాలరావు వందన సమర్పణ చేశారు.

శ్రీ సరీన్‌కు కర్నూలులో స్వాగతం

మొదటిసారిగా కర్నూలు జిల్లాలో పర్యటించేందుకు గవర్నరు సంహాదాడు శ్రీ సరీన్ కర్నూలు రచ్చివస్తుకు అయనకు ఘనస్వాగతం లభించింది. భారీ వర్షం కురుస్తున్నందున అయన అరగంట ఆలస్యంగా ఇక్కడికు చేరారు.

ప్రభుత్వ అతిథి గృహంవద్ద అయనకు జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎస్. ఆర్. రావు, ఎస్. పి. శ్రీ తులజారావ్, జిల్లా పరిషత్ చెయిర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, మాజీ మంత్రి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, రెజిస్ట్రేషన్ శ్రీయుతులు కె. బి. నరసప్ప, ఎం. శేషన్న, కె. ఇ. బాబప్ప, ఎమ్మెల్యేలు శ్రీ పి. రహీమ్‌ఖాన్, లోకసభసభ్యుడు శ్రీ కె. కొండారామిరెడ్డి, శాసనసభ్యులు శ్రీ పి. విశ్వనాథ డాక్టరు దాస్కరరెడ్డి, ఇవరరీ అప్పుత్రి సూపరింటెండెంట్ శ్రీ కృష్ణమోహన, ఇతర అధికారులు అనధికారులు పుష్పగుచ్ఛాలు శ్రీ సరీన్‌కు ఘనస్వాగతం ఇచ్చారు.

శ్రీ సరీన్ ఎస్. ఎ. పి బ్యాట్రన్లను పరిశీలించారు. స్థానిక పోలీసులకోసం కొత్తగా నిర్మించిన ఇళ్ళనుకూడా అయన సందర్శించారు. ఇంకా ఇళ్ళను నిర్మించవలసివుంటే అవసరమైన నిధులు కేటాయిస్తారని అయన వాగ్దానం చేశారు.

కేరళలో 1971 ఎన్నికల ఒకటవ తేదీ తర్వాత నిర్మించిన ధరవాసులకు లేదా పెట్టుబడి మరమ్మతులు చేసిన వారికి ఒకే సారిగా పన్ను మినహాయింపు అవకాశం కల్పించే బిల్లును పెట్టు కమిటీకి నివేదించడానికి అసెంబ్లీ నిర్ణయించినట్టు తెలుపుతూ కేంద్రం వార్త.

కరవు నివారణకు యువకుల తోడ్పాటు శిబిరం ప్రారంభం

కోరుకొండలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జులై 6— ఇక్కడికి 12 మైళ్ళ దూరాన వున్న కోరుకొండలో ఏర్పాటయిన కరవు నివారణకు యువకుల తోడ్పాటు శిబిరానికి రాజమండ్రి పబ్లిక్ కలెక్టర్ శ్రీ జి. నిరంజనరావు నిన్న ప్రారంభోత్సవంచేస్తూ, క్రమశిక్షణను పాటించడం తోపాటు జీవితానికి ఉపయోగపడే మంచి అలవాట్లను అలవరచుకోవాలని యువకులకు విజ్ఞప్తిచేశాడు.

శిబిరం ప్రారంభోత్సవ సభకు శ్రీ గోపరాజు లవణం అధ్యక్షతవహిస్తూ, వృత్తిగౌరవంగురించి తెలుసుకోవాలని యువకులను కోరాడు. సభలో బూదగుప్పాడి పర్సంబ్ శ్రీ క్రొవ్విడి సూర్యనారాయణమూర్తి, ఆంధ్రకేసరి యువజన సమితి అధ్యక్షులు శ్రీ దాపరి సుబ్బారావు రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ గ. రం నీలకామాం జనేయులు మాట్లాడారు.

తరువాత శిబిరం అర్గనైజర్ శ్రీ వి. అప్పారావు అతిథులకు, పత్రికలకు స్వాగతం చెప్పారు. ఈ నెల 18వ తేదీవరకు కొనసాగే ఈ శిబిరంలో 75 మంది కాలేజీవిద్యార్థులతో పాటు వందమంది యువకులు పాల్గొంటున్నారు. శిబిరంకొనసాగే కాలంలో హరిజనులకోసం ఒక చెరువును త్రవ్వడం జరుగుతుంది.

కో ఆపరేటివ్ ట్రయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్‌కు వీడ్కోలు

రాజమండ్రిలోని రాజమహేంద్ర కోఆపరేటివ్ ట్రెయినింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. కృష్ణశాస్త్రికి అభ్యుదయకరం. విద్యార్థులు నిన్న ఇక్కడి పనులపై వీడ్కోలు యిచ్చారు. ఈ సందర్భంలో జరిగిన అభినందన సభలో శ్రీయుతులు కె. వి. రామారావు, వి. రామకృష్ణరావు, డి. వి. ఎస్ ప్రభాకరావు, శ్రీ కృష్ణశాస్త్రి కోఆపరేటివ్ ట్రెయినింగ్ సెంటర్ అభివృద్ధికి చేసినకృషిని వివరించి, ఆయనకు అభినందనలు తెలిపారు. శ్రీశాస్త్రి స్థానే ప్రిన్సిపాల్‌గావచ్చిన శ్రీ పి. వెంకట్రావుకు స్వాగతం యిచ్చారు.

అగ్నిబాధితులకు సహాయం

విశాఖపట్నం, జులై 6— విశాఖ జిల్లా ఇటీవలో పలువురు ప్రాంతాలలో జరిగిన అగ్నిప్రమాదాలలో నష్టపోయిన వారికి 24 వేలరూపాయలు నగదు రూపంలో పంచిపెట్టడం జరిగింది. ఇందులో రాజానగరం గ్రామపంచాయతీ పరిధిలో మూడు గ్రామంలోని వారికి. శృంగవరపుకోట తాలూకాలోని మంగళపాలెం గ్రామంలో వారికి ఇవ్వడం జరిగింది.

మిగల్చండి! మిగల్చండి! మిగల్చండి!

50 పైసల్ తగ్గింపు



ప్రతి 50 గ్రాముల రికరి సీసా మీద—

చక్కగా, సంపన్నంగా, సంతృప్తినిచ్చే రుచిగల మీ అభిమాన కాఫీ రికరి ఇన్‌స్టంట్ సేవించి ఆనందించండి. ఆంధ్ర ప్రదేశ్‌లో నిల్వఉన్నంత వరకే ఈ అవకాశం.

కేవలం! అదికన్నాగా రికరి ఇన్‌స్టంట్

ప్రత్యేక రుచికో ప్రత్యేక కాఫీ

INES-71-ACIL-TEL

సీతాం

ఫ్లోరసెంట్ దీపపు అమరికలు

క్రాంప్టన్స్ ఇంజనీరింగ్‌వారి

విశిష్టత మరియు సేవల మద్దతు గల్గివున్నాయి

సీతామ్ ఫ్లోరసెంట్ దీపాల అమరికలు, వ్యాపార, పారిశ్రామిక మరియు అలంకార సంబంధమైన అవసరాలకు అనుగుణ్యంగా వివిధ శ్రేణులలో లభిస్తాయి.



ది క్రాంప్టన్స్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్
49/51, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు 600001

బ్రాంచీలు: బెంగళూరు - కోయంబత్తూరు - ఎర్నాకులము - మదురై - కరీంద్రాబాదు - విజయవాడ.
ఆఫీసులు: బొంబాయి - కలకత్తా.

CE/7591

వర్గీకృత ప్రకటనలు

మెషినరీ

ప్రారంభంలో కొమ్ము చెల్లింపు సగ్యం లేకుండాను ఇతర వాయిదా పద్ధతులలోను 'మోడీ' మిషన్లు లభించగలవు. వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు, లేత్ లు, ప్రింటింగ్, బాండ్ పాలు అతి ప్రత్యేకమైనవి. కారుచౌక. ఇతిహాసిక వేలాదిగా మెషిన్లు పనిచేస్తున్నాయి. అయిదేళ్ళ గ్యారంటీ. తక్షణం డెలివరీ. 'మోడీ'08/జి. పోస్టాఫీసుస్ట్రీట్, మద్రాసు-1

ప్రకటన

స్టార్ ఎల్లికెమిక్స్ లిమిటెడ్‌వారి విషయము

(రిక్విడేషన్)

రు. 5/— ల పెయిడ్‌అప్ షేర్ ఒకటికి రు 4.50 లు పైసల్ రిజర్వు డిక్లేర్ చేయబడినవియు, మరియు అవి లిక్విడేటర్ శ్రీ పి. ఎల్. ఎన్. ప్రసాద్, ఛార్టర్డ్ అకౌంటెంట్, కాళేశ్వరరావుమార్కెట్, సూర్యారావు పేట, విజయవాడవారి అధీనమందు 7-8 1973 తేదీన మరియు ఆ తర్వాత పని చేయు రోజులలో 7-11-1973 వరకు ఉదయం గం. 10.00 లనుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు చెల్లింపబడునని ఇందు మూలముగా తెలియపర్చబడినది.

చెల్లింపుకు అర్హులగు ప్రతివ్యక్తి ఈ మేరకు నోటీసు అందుకొనెదరు. పంపబడిన పేరు పరపితెటులోనూ పైన తెలిపిన నోటీసు దాఖలు చేయవిధి చెల్లింపు జరగదు.

విజయవాడ 7-7-1973 } పి. ఎల్. ఎన్. ప్రసాద్, లిక్విడేటర్.

చెందరు నోటీసు

అవంట గ్రామ పంచాయతీ

అవంట గ్రామ పంచాయతీ మీనియర్పు సిల్పందికి యూనిపారములు సప్లయి చేయుటకు పిలువేసిన చెందరు అవంట పంచాయతీ కార్యనిర్వాహణాధికారి గారిచే తిరిగి 10-7-1973 తేదీ మంగళవారం 3 గం॥ వరకు తీసుకొని అదే రోజు 3-30 గం॥కు హాజరైన చెందరుదార్ల సమక్షమున తెరువబడును. చెందరు దాఖలుచేయువారు రూ. 50/—ల ధరావత్తు చెల్లించవలెను. వివరములు యితర వివరములు పంచాయతీ పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

(సం) జి. శేషగిరిరావు, కార్యనిర్వాహణాధికారి, అవంట.

తేదీ 9-7-1973

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor: Narla Venkateswara Rao

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 27

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1973 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 6th August, 1973 (20th August, 1973 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Some posts at S. No. 6 and post at S. No. 10 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 2, 3, 5, 7, 9 and 12 temporary but likely to continue indefinitely. Post at S. No. 11 temporary but likely to continue. Posts at S. Nos. 1, 4 and 8 temporary.

One post each at S. Nos. 4 and 8 reserved for Scheduled Castes candidates. One post at S. No. 4 reserved for Scheduled Tribes candidates. These posts are to be treated as unreserved if no suitable Scheduled Castes and Scheduled Tribes candidates are available.

Post at S. No. 6 reserved for Scheduled Castes candidates, failing which reserved for Scheduled Tribes candidates and failing both to be treated as unreserved.

1. One Technical Officer, Department of Mines, Ministry of Steel & Mines. Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 40 years. Qualifications essential (i) Degree in Metallurgy or Metallurgical Engineering of a recognised university or equivalent. (ii) About five years' practical experience in the manufacture or development/planning problems relating to non-ferrous metals in a Government or semi-Government organisation or a concern of repute.

2. One Assistant Director (Physical) (Civil Engineering), National Test House, Bombay, Department of Supply. Pay Rs. 400—40—800—50—950. Age limit 40 years. Not relaxable for Government servants. Qualifications essential (i) A degree or equivalent diploma in Civil Engineering of a recognised university or institute. Or A degree in Technology or M.Sc. or equivalent Honours degree in Physics (Pure or Applied) or Chemistry (Pure or Applied) with specialised knowledge of materials for construction. (ii) About five years' experience in a recognised engineering laboratory dealing with the testing of building and roads materials or in a Civil Engineering firm of repute dealing with design and testing of materials for road and building construction. (iii) Specialised training in research on or testing of materials of construction.

3. One Research Officer (Engineering) (Mechanical), Central Water & Power Research Station, Poona, Ministry of Irrigation & Power. Pay Rs. 400—40—800—50—950. Age limit 35 years. Qualifications essential: Degree in Mechanical Engineering of a recognised university or equivalent.

4. Five Research Officers (Engineering) (Civil), Central Water & Power Research Station, Poona, Ministry of Irrigation & Power. Pay Rs. 400—40—800—50—950. Age limit 35 years. Qualifications essential: Degree in Civil Engineering of a recognised university or equivalent.

5. One Research Officer (Physics), Central Water & Power Commission (Water Wing), Ministry of Irrigation & Power. Pay Rs. 400—40—800—50—950. Age limit 35 years. Qualifications essential: M.Sc. degree in Physics of a recognised university or equivalent.

6. Eight Assistant Zoologists, Zoological Survey of India, Ministry of Education & Social Welfare. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age limit 30 years. Qualifications essential (i) Master's degree in Zoology of a recognised university or equivalent. (ii) Some experience of research work in Systematics, Morphology and Ecology (and/or Population/Marine Zoology) of Animals, especially pertaining to the following groups: (a) Helminths—*for the first post*, (b) Mollusca—*for the second post*, (c) General Non-Chordates—*for the third post*, (d) Diptera—*for the fourth post*, (e) Hemiptera—*for the fifth post*, (f) Lepidoptera—*for the sixth post*, (g) Arachnida—*for the seventh post*, (h) Systematic Zoology—*for the eighth post*. (Candidates may be posted to other groups if required in the interest of the Department).

7. One Junior Analyst (Microbiology), Microbiological Unit of the Central Food Laboratory, Calcutta, Directorate General of Health Services, Ministry of Health & Family Planning (Department of Health). Pay Rs 350—25—500—30—590—EB—30—680. Age limit 35 years. Qualifications essential (i) M.Sc in Microbiology, Bio-Chemistry, Chemistry or Food Technology. (ii) Two years' research or laboratory experience in Microbiology or Bacteriology.

8. Three Senior Investigators, Bureau of Industrial Costs and Prices, Ministry of Industrial Development. Pay Rs. 325—15—475—20—575. Age limit 30 years. Qualifications essential (i) At least a second class degree in Arts, Science or Commerce of a recognised university or equivalent. (ii) About three years' experience in economic investigation/research in industrial field in Government department or a concern of repute.

9. One Deputy Director (Economics and Marketing), Directorate of Jute Development, Calcutta, Ministry of Agriculture. Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 40 years. Qualifications essential (i) Master's degree in Agricultural Economics/Economics/Commerce/Statistics of a recognised university or equivalent. (ii) About five years' experience in economics and marketing of agricultural commodities.

10. One Assistant Director (Commercial Publicity), Directorate of Exhibition & Commercial Publicity, Ministry of Commerce (Department of Foreign Trade). Pay Rs. 400—40—400—30—600—35—670—EB—35—950. Age limit 35 years. Qualifications essential (i) Degree of a recognised university, preferably with Economics or Commerce as one of the subjects, or equivalent qualifications. (ii) About three years' experience in Journalism.

11. One Labour Officer, Labour Commissioner, Delhi Administration. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age limit 40 years. Qualifications essential (i) Degree of a recognised university preferably in one of the social sciences such as Economics, Commerce and Sociology (ii) About two years' experience of labour welfare work in an organisation employing substantial labour force and/or experience of other social and administrative work.

12. One Senior Technical Assistant (Printing & Design), Directorate General of Employment & Training, Department of Labour & Employment. Pay Rs. 325—15—475—EB—20—575. Age limit 30 years. Qualifications essential (i) Matriculation of a recognised university or equivalent (ii) Diploma in Commercial Art of a recognised institute or equivalent. (iii) About three years' practical experience in designing layout, preparation of illustrations, bookcovers designs etc.

CORRIGENDA

1. Forty-two Assistant Executive Engineers (Civil), Border Roads Development Board, Ministry of Shipping & Transport. Reference item 14 of Commission's Advertisement No. 19 published on 12-5-1973. It is notified for general information that the age limit is 35 years on 1-1-1973. The age limit is not relaxable for Government servants. The fee paid by those applicants who are Government servants and who are above the age limit of 35 years will be refunded in due course. Closing date for receipt of applications extended to 6-8-1973 (20-8-1973 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Those who have already applied in response to the Commission's earlier advertisement need not apply again.

2. Two Civilian Officers Grade I, Border Roads Development Board, Ministry of Shipping & Transport. Reference item 16 of Commission's Advertisement No. 18 published on 5-5-1973. It is notified for general information that the age limit is not relaxable for Government servants. The fee paid by those applicants who are Government servants and who are above the prescribed age limit will be refunded in due course.

INDIAN FOREIGN SERVICE 'B' LIMITED DEPARTMENTAL COMPETITIVE EXAMINATION, 1974

The Union Public Service Commission will hold a limited departmental competitive examination commencing on 8th January, 1974 for inclusion in the Select List for the integrated Grades II and III of the General Cadre of Indian Foreign Service, Branch 'B'. The examination is open only to certain categories of departmental candidates belonging to Grade IV of the General Cadre, and Grade II of the Cypher sub-cadre of Indian Foreign Service, Branch 'B'. Full particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, New Delhi-110011, by remitting Re. 1 by Money Order (Postal Orders or Cheques not acceptable) or on cash payment at counter in the Commission's office. Candidates must clearly state on money order coupons "Indian Foreign Service 'B' Limited Departmental Competitive Examination, 1974" and also give their names and full postal addresses in block letters. Completed applications must reach the Union Public Service Commission by 3rd September, 1973 (17th September, 1973 for candidates residing abroad and in the Andaman & Nicobar, Laccad

ఆనందము లేనిదే
జీవితము లేదు

డా॥ రాయ్
గుప్తరోగముల నివారణ నిపుణులు

ప్రపంచములో ఎంతోమంది బలహీనత ఉండడమువల్ల జీవితముయొక్క ముఖ్యమైన సుఖమును పొందలేక పోతున్నారు. మా యొక్క 23 సంవత్సరాల అనుభవంలో నిర్మించిన మందులను వాడి జీవితముయొక్క సంపూర్ణ సుఖమును పొందండి

స్త్రీలు-పురుషులు రూపము, సౌందర్యము ఉండికూడ

సంప్రదించువేళలు : ఉ॥ 8-00 నుండి 1-00; సా॥ 4-00 నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ—3
ఫోన్ 74658 [ఆదివారంరోజు కూడ తెరచి వుంచబడును]

ఆకాశవాణి

ఆదివారం, జులై 8

విజయవాడ

మ॥ 11.45 కర్నాటక, 2-10 వెంబోలు వెంకటరత్నం: వీణ, జి. వి. సుబ్బారాయశర్మ: మృదంగం సా॥ 5-55 సుఖవంసారం, 6-20 భక్తనందనార్: బుర్రకథ—అకురాతి వెంకటేశ్వర్లు బృందం, 7.15 వ్యవసాయంలో కొత్తపోకడలు: రూపకం, 7.45 సంగీత కచేరి కార్యక్రమం: పమర్పణ ఎస్. ఎస. సుబ్బాయమ్మ, 9.15 ప్రాంతీయ వార్తలు, 9.45 రాం. తానం, వల్లవి.

హైదరాబాద్—బి

ఉ॥ 9.00 లతామంగేష్కర్, 10 0 గులాం ముస్తఫాఖాన్ మ॥ 1.45 శేషకుమారీశర్మ: వంతూర్, సా॥ 8.35 సుగం సంగీత్.

పిల్లలచదువులు
శ్రీ గిరిజా గైడున
3, 4, 5 తరగతులకు
ప్రతి తరగతికి
అన్ని సబ్జక్టులకు
నేడే పొందండి!

107 వ రోజు
తప్పక చూడండి!
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్...
తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ * దర్శకత్వం: వాసంతి నారాయణరావు
తారకరామ రిలీజ్

నేడే చూడండి!
జీవనతరంగాలు
దేవదూతాయుడు
తాతినేని రామారావు
నవయుగ
NVKR

మా ఇలవేల్పు నిర్మాతలు అందించిన మరొక
మహత్తర తెలుగు చిత్రం!
జులై 14 విడుదల!
కె.ఆర్.విజయ
రాజబాబు
చంద్రమోహన్
జయ,
అల్లురామలింగయ్య
ముక్కామల
ధూళిపాళ, హేమలత
భాయాదేవి
విజయ చంద్ర
అభిరామీ మూవీస్...
దేవీలలితాంబ
నవయుగ

పై చిత్రానికి సంబంధించిన ప్రత్యేక "బుర్రకథ" కార్యక్రమము 12-7-73 న రాత్రి 9 30 గంటలకు వివిధభారతిలో ఎఫ్.ఎం.

పౌరాణిక కళాకారులు చిత్రించిన గ్రీటింగ్స్ "7×5" పై జులై 100 కావలెను. ఎన్నికైన ప్రతి దానికి పారితోషికం రు. 1.00 కు తగ్గకుండా ఇవ్వబడుతుంది. కళాకారులు పేరు అందరూ పొందవచ్చును

వివరాలకు : ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్, చిత్రలేఖనంలో కళాకారులు మధు నర్సరీ బుటీక్, మొగలిరాజపురం, విజయవాడ—520010.

రైతు సోదరులకు శుభవార్త!
ఒరిజినల్ J.L.O మరియు
జర్మన్ బాష్ మేగ్నెటో
విల్లియర్సు ఇంజనులతో
వివిధరకములైన పవర్‌స్ప్రేయర్లు
విడిభాగములు మావద్ద
సరసమైన ధరలకు
లభించగలవు. జవాన్ స్టార్ బిష్టు ఆదిత్యా
డిస్ట్రిబ్యూటర్స్: శివా ఇంజనీరింగ్ కంపెని
ఫోన్: 20827; స్టేషన్ రోడ్డు; గుంటూరు-1

జూలై 12 విడుదల!
HELP! HELP! రక్షించండి!
వినోద్ ఖన్నా.. కుటుంబ వాత్సల్యంనుండి రేఖాను రక్షించడానికి వచ్చాడు! కొత్త వేషంతో జితేంద్ర!
కుందన్ ఫిలింస్....
అనోఖీ అదా
మరియు
మెహమూద్ ఖి
పద్మా ఖన్నా
దర్శక-నిర్మాత: కుందన్ కుమార్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
ఆంధ్ర: రమా ఫిలింస్ ఖి ఏరియా: మెహబూబ్ ఫిలింస్ రిలీజ్

కృష్ణ విడుదల (ఉదయం ఆటతో)
విజయవాడ: శ్రేష్ఠమహల్ A.C
గుంటూరు: రంగమహల్..
వైజాగ్: పూర్ణాభియేటర్..
ప్రఖ్యాత దర్శక నిర్మాత శక్తి సామంత్ వారి నిర్మించిన బహు భారతప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రశంసల నందుకొన్న గోల్డెన్ జుబ్లీ చిత్రం!
అశోక్ కుమార్: రాజేష్ ఖన్నా: వినోద్ మిత్ర: మౌసమీ ఛటర్జీ: నూతన్: మాస్టర్. సత్యజిత్..
శక్తి ఫిలింస్...
అనురాగ్
సంగీతం: S.D. బర్మన్...
నిర్మాత: శక్తి సామంత్
దర్శకుడు: శ్రీ వెంకటరమణ రిలీజ్

INDIAN BANK
BANK WITH INDIAN BANK

380 కు పైగా ద్వారములు
మీ కోసం తెరచివున్నాయి

ఇండియన్ బ్యాంక్ ప్రతి శాఖలోను మీ పట్ల స్నేహ భావముతో మీకు సేవచేద్దామనే ఉద్దేశముతో బ్యాంకింగ్ అనుభవజ్ఞులైన సిబ్బంది మీ కోసం నిరీక్షిస్తుంటారు. బ్యాంక్‌లో మీ అవసరం ఏదైనా—మీ సేవింగ్స్ పెరగాలన్నా, మీ కుటుంబ భవిష్యత్తును రూపొందించుకోవాలన్నా లేక మరే యితర వాంఛనీయమైన పథకానైనా—380 కి పైగా గల మా బ్రాంచీలలో దేనిలో నైనా మీకు సహాయం పొందవచ్చు. ఇండియన్ బ్యాంక్ మీకు నమ్మదగిన మిత్రుడు.
అప్పుతీసుకునేవారు లేక కుదువ పెట్టేవారు ఎవరైనానరే

మీ ప్రయోజనమే
మా లక్ష్యం

ఇండియన్ బ్యాంక్
(భారత ప్రభుత్వమువారే పూర్తి యజమానులు)
హెడ్ ఆఫీసు: 17 వార్ట్ టీస్ రోడ్, మద్రాసు-1.
భారతదేశంలో 380 బ్రాంచీలు
ఆంధ్రప్రదేశ్‌లో 53 బ్రాంచీలు
హైదరాబాద్‌లో 4 బ్రాంచీలు

జై కిసాన్ తో చేయుడు సేద్యం
ఒక రూపాయకు నాలుగు తథ్యం

మీకు కావలసిన రసాయనిక ఎరువులను మీ సమీపంలో జువారి డీలరు వద్ద నుంచి తెచ్చుకోండి. మెరిసే పసుపు పచ్చని రంగుతో అతని దుకాణం జై కిసాన్ చిహ్నం కలిగివుంటుంది.

జువారి అగ్రోకెమికల్స్ లిమిటెడ్, గోవా వారి రసాయనిక ఎరువులు

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు:
బెంగుళూరు, ఢిల్లీ, హుబ్లి, నాగపూరు, పూనా, సికింద్రాబాదు.

లింటాస్—ZUA. 33-205 TL